

పోలీస్ కవాతు

నగరంపాలెం: గుంటూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం పోలీస్ కవాతు నిర్వహించారు. జిల్లా కోర్టు సర్కిల్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు.



పులిచింతలకు వరద

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు 1,18,890 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. 1,20,577 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం 44.1812టీఎంసీల నీరు నిల్వ ఉంది.

వైభవంగా వార్షికోత్సవం



ఫిరంగిపురం: మండలంలోని వేమవరం అడ్డరోడ్డు వద్దనున్న అభయాంజనేయస్వామి ఆలయ ఆరో వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి నాగవల్లీదళాలతో పూజలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

సకాలంలో టీకాలు అందించాలి



పెదకూరపాడు : పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం, 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి గీతాంజలి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. చిన్నారులకు అందుతున్న టీకాలపై ఆరా తీశారు. రికార్డులు పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. సకాలంలో టీకాలు అందించాలని, రికార్డులను అప్డేట్‌గా ఉంచాలని సూచించారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి



అచ్చంపేట: పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని రుద్రవరం గ్రామంలో శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మండలంలో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. రుద్రవరం గ్రామానికి చెందిన గడ్డం హనుమంతరావు(65) పశువులను మేపేందుకు రుద్రవరం-రోకటిగుంటవారిపాలెం గ్రామాల మధ్యగల పొలాలకు వెళ్లాడు. ఆ సమయంలో భారీ వర్షం కురవడంతో సమీపంలోని చెట్టు వద్దకు వెళ్లే సమయంలో పిడుగుపాటుకు గురయ్యాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

సాగునీటి సమాచారం



తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 2,519 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. బ్యాంక్ కెనాల్‌కు 591, తూర్పు కెనాల్‌కు 90, కొమ్మమూరు కాలువకు 1,020 క్యూసెక్కులు వదిలారు.

హుండీ కానుకల లెక్కింపు



పెదకాకాని: శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి ఆలయంలో శనివారం హుండీ కానుకల లెక్కింపు ఆలయ డిప్యూటీ కమిషనర్ గోగినేని లీలాకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. పెదకాకాని శివాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి గుంటూరు శ్రీఅగస్త్యేశ్వరస్వామి వారి దేవస్థానం ఈవో ఎస్ఎల్‌టీ సౌమ్య పర్యవేక్షణాధికారిణిగా విచ్చేశారు. 90 రోజులకుగాను రూ.40,49,823 నగదు ఆదాయం చేకూరింది. 24.700 మిల్లీ గ్రాములు బంగారం, 432 గ్రాములు వెండి , విదేశాలకు చెందిన కరెన్సీ నోట్లు కూడా లభించినట్లు ఆలయ డీసీ తెలిపారు. అన్నప్రసాద హుండీ ద్వారా రూ.54,658 ఆదాయం చేకూరిందని వివరించారు.

రాష్ట్ర జిమ్నాస్టిక్స్ ఓవరాల్ చాంపియన్‌గా గుంటూరు



గుంటూరు వెస్ట్(క్రీడలు): రాష్ట్ర జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జిమ్నాస్టిక్స్ అండర్-14, 17 బాలబాలిక చాంపియన్‌షిప్-2024ను గుంటూరు జిల్లా కైవసం చేసుకుంది. మూడు రోజుల నుంచి స్థానిక బీఆర్ స్టేడియంలో జరుగుతున్న పోటీలు శనివారంతో ముగిశాయి. ద్వితీయ, తృతీయ స్థానాలలో తూర్పు గోదావరి, కడప జిల్లాలు నిలిచాయి. విజేతలకు డీఎస్‌డీఓ నరసింహారెడ్డి, సక్కు గ్రూప్ అధినేత మాధవి, రాయపాటి మమత బహుమతులు అందజేశారు. ఏపీ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.సుబ్బారావు మాట్లాడుతూ పోటీలకు ఎంతో మంది సహకారం అందించారన్నారు. పోటీల నిర్వహణ భవిష్యత్తుకు ఎంతో ఉత్సాహాన్నిచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో కోచ్ అఫ్రోజ్, డాక్టర్ కంచర్ల రామ్‌ప్రసాద్, శిరీష, జి.రాజేష్, కార్పొరేటర్ మీరావలి పాల్గొన్నారు.

పోలీసు రాజ్యం

వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలే టార్గెట్

తాజాగా బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడి సహా ఏడుగురిపై కేసులు



బాపట్ల జిల్లాలో పోలీసింగ్ దారితప్పింది. పచ్చపార్టీకి లాఠీ తలవంచింది. బాధితుల పక్షాన నిలవాల్సిన పోలీసులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ నేతలు చెప్పినట్లు ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పెట్టకుండా రోజుల తరబడి స్టేషన్లలో ఉంచి వేధిస్తున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను పట్టించుకోకుండా వారిపైనే రివర్స్ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

- ప్రశ్నించినందుకు వైఎస్సార్ సీపీ నేతపై రౌడీషీట్
- చీరాలలో వైఎస్సార్ సీపీ నేతను హత్య చేసినా స్పందన కరువు
- అద్దంకిలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు
- పోలీసుస్టేషన్‌లో నిర్బంధించి వేధింపులు
- నగరం మండలంలో పోలీసు జులుం
- పచ్చ నేతల ఒత్తిడితో వైఎస్సార్ సీపీ మద్దతుదారులపై పోలీసు హింస

సాక్షి ప్రతినిధి,బాపట్ల: తాజాగా వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి సహా ఏడుగురు కార్యకర్తలపై బాపట్ల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. దరివాదకొత్తపాలెంలో బుధవారం రాత్రి దుర్గాదేవి నగరోత్సవం నిర్వహించారు. ఊరేగింపు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి ఇంటివద్దకు రాగానే రెచ్చగొట్టేలా రక్తచరిత్ర సినిమాపాటలు పెట్టి హల్‌చల్ సృష్టించారు. సాక్షాత్తూ పట్టణ సీఐతోపాటు పోలీసులు అక్కడే ఉన్నా పట్టించుకోలేదు. మరుసటి రోజు ఉత్సవాన్ని అడ్డుకున్నారంటూ రాఘవరెడ్డి, ఆయన అనుచరులపై పచ్చనేతలు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి ముందే రాఘవరెడ్డి టీడీపీ నేతలు తన ఇంటివద్ద రెచ్చగొట్టేలా వ్యవహరించి దౌర్జన్యం చేయబోయారని ఇచ్చిన ఫిర్యాదును మాత్రం పోలీసులు పక్కన బెట్టారు.

- బాపట్ల పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు జోగి రాజాపై పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడంలేదంటూ సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు పోలీసులు రాజాపై కేసులు పెట్టారు. రౌడీషీట్ ఓపెన్ చేయాలంటే పలు కేసులు ఉండాలి. దాని ఆధారంగా తాజాగా రౌడీషీట్ ఓపెన్ చేశారు. టీడీపీ నేత ఒత్తిడితోనే పోలీసులు రాజాపై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు తెలుస్తోంది.
- వేటపాలెం మండలం పాపాయిపాలేనికి చెందిన పులి శ్రీనివాసరావు చీరాల ప్రాంతంలో వారం కిందట హత్యకు గురయ్యారు. పోలీసులు యాక్సిడెంట్‌గా చిత్రించే ప్రయత్నం చేయగా హతుడి కుటుంబ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నేతలు గొడవకు దిగారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. వారంరోజులవుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడంతో చీరాల నియోజకవర్గంలోని యాదవ సంఘం స్పందించి ఆందోళన చేపట్టింది.
- అద్దంకి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభాకరరెడ్డి వర్గానికి చెందిన పలువురిపై అధికార పార్టీనేతలు ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టగా ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారం రోజులపాటు స్టేషన్‌లో నిర్బంధించి చితక్కొట్టినట్లు సమాచారం. ఆ తర్వాత ఇదే కేసు పేరుతో మరి కొందరిని అదుపులోకి తీసుకొని వేధించారు. బాధితుల కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ తుషార్ డూడీని కలిసి విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ప్రభాకరరెడ్డికి చెందిన పెట్రోల్ బంకుకు నిప్పంటించి మరుసటి రోజు ట్రిప్పర్లు, జేసీబీ, క్రషర్‌లకు నిప్పంటించారు. మార్టూరు, అద్దంకి పోలీసు స్టేషన్లలో ప్రభాకరరెడ్డి ఫిర్యాదులు చేసినా పోలీసులు మొక్కుబడిగా కూడా చర్యలు తీసుకోలేదు.
- బల్లికురవ మండలం ఉప్పుమాగులూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రసాదరెడ్డికి చెందిన కారును టీడీపీ వారు పగులగొట్టడమేకాక ఆయన ఇంటిపై దాడిచేసి అద్దాలు ధ్వంసం చేశారు. ప్రసాదరెడ్డి ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు.
- రేపల్లె నియోజకవర్గం నగరం మండలానికి చెందిన ఎస్సై మరింతగా రెచ్చిపోతున్నారు. అధికార పార్టీ చెప్పిన వారందరిపైనా కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. జిల్లాలో పలువురు పోలీసులు అధికారపార్టీ నేతల ఒత్తిళ్లకు లొంగి అక్రమ కేసులు, వేధింపులతో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులను హింసిస్తున్నా జిల్లా పోలీసు బాసు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రేపు మేరుగ ప్రమాణస్వీకారం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి

- ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు వెనుకాడేదిలేదు
- మెడికల్ కళాశాల సాధన కోసం ముందుకుపోతాం
- మాజీ డిప్యూటీ స్పీకర్ కోన

బాపట్ల : వైఎస్సార్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షులుగా డాక్టరు మేరుగ నాగార్జున సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. శనివారం స్థానిక కోన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కోన రఘుపతి మాట్లాడారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మంచి పట్టున్న మాజీ మంత్రి మేరుగ నాగార్జున జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషకరమని చెప్పారు. ఉదయం 10గంటలకు స్థానిక ఎమ్మెస్సార్ కల్యాణ మండపంలో ప్రమాణస్వీకారం ఉంటుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోన కోరారు. ఒక పక్కన సంక్షేమం...మరో వైపున అభివృద్ధిని రాష్ట్ర ప్రజలకు అందించిన వైఎస్సార్‌సీపీ వైపే ప్రజలు మళ్లీ మొగ్గు చూపుతున్నారని కోన వివరించారు. రాష్ట్రంలో 2019-2024మధ్యలో జరిగిన సంక్షేమం గురించే నేడు ప్రజలు చెప్పుకుంటున్నారన్నారు. బాపట్లలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికి రూ.550 కోట్లు నిధులు విడుదల చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈపాటికే రూ.100కోట్లకు పైగా పనులు జరగాగా రూ.80కోట్లు నిధులు కూడా విడుదల చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించాలని ప్రభుత్వం చూస్తుంటే చూస్తూ ఊరుకునేదిలేదన్నారు. ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కోన చెప్పారు. ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని చెప్పారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

జిల్లా ఏర్పాటుకు ఎంతో కృషి

నీతి ఆయోగ్ సూచనల మేరకు జిల్లాలో పార్లమెంటు నియోజకవర్గాలను జిల్లాగా ఏర్పాటు చేసి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాపట్ల ప్రాంతానికి న్యాయం చేశారని గుర్తు చేశారు. బాపట్ల జిల్లా కొనసాగే విధంగా కూటమి ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షులు గవిని కృష్ణమూర్తి, పార్టీ నాయకులు వడ్డిముక్కల డేవిడ్, జోగి రాజా, కొక్కిలిగడ్డ చెంచయ్య, కటికల యోహోవా, బి.అనిల్‌కుమార్, తన్నీరు అంకమ్మరావు, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

కాలువలో జారిపడి బాలుడు మృతి

సంతమాగులూరు (అద్దంకి రూరల్): ప్రమాదవశాత్తూ కాలువలోపడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన సంతమాగులూరు మండలంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. మండలంలోని నెహ్రూనగర్‌కు చెందిన గంటా శివ కుమారుడు సామేలు (11) పొలం నుంచి పశువులకు మేత తీసుకువస్తుండగా ప్రమాదవశాత్తూ కాలువలో పడి మృతి చెందాడు. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.



మృతిచెందిన బాలుడు



గడియార స్తంభం సెంటర్‌లో నిరసన తెలుపుతున్న బంధువులు, గ్రామస్తులు

చీరాలలో ఉద్రిక్తత

- పులి శ్రీనివాసరావు హత్య కేసులో నిందితులను అరెస్టు చేయాలంటూ డిమాండ్
- గడియార స్తంభం సెంటర్‌లో బంధువులు, గ్రామస్తులు ఆందోళన
- డీఎస్పీ హామీతో ఆందోళన విరమణ

చీరాల అర్బన్: చీరాల పట్టణ నడిబొడ్డున గల గడియార స్తంభం సెంటర్‌లో శనివారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వేటపాలెం మండలం పాపాయిపాలేనికి చెందిన పులి శ్రీనివాసరావు హత్య కేసులో నిందితులను వెంటనే అరెసు చేయాలని బంధువులు, గ్రామస్తులు, యాదవ సంఘీయులు పెద్ద సంఖ్యలో శనివారం ఆందోళన చేపట్టారు. హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. గడియార స్తంభం సెంటర్‌లో నాలుగు వైపులా వాహనాలు అడ్డుగా పెట్టి నిరసన చేపట్టారు. ఈనెల 14న చీరాల-వాడరేవు ప్రధాన రహదారిపై నిర్మాణంలో ఉన్న కల్వర్టు నీటి కుంటలో పడి మృతిచెందిన శ్రీనివాసరావుది ప్రమాదం కాదని హత్యేనంటూ బంధువులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బంధువులు, గ్రామస్తులకు నియోజకవర్గంలోని పలు ప్రజాసంఘాలు, యాదవ సంఘీయులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు చేరుకుని వారికి మద్దతు తెలిపారు. మాజీ ఎంపీపీ గవిని శ్రీనివాసరావు మాట్లాడుతూ పులి శ్రీనివాసరావుది హత్యేనని, హత్య కేసును పోలీసులు నీరు కార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. చీరాలలో వరుస హత్యలు జరుగుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు నిద్రమత్తులో ఉండడం దారుణమన్నారు. హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశారు. సమాచారం అందుకున చీరాల డీఎస్పీ జగదీష్ నాయక్ ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తర్వాత రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే క్రమంలో బాధిత కుటుంబ సభ్యుల అనుమానాలను సైతం నివృత్తి చేస్తామని ఆ వైపుగా చర్యలు చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకారులు తాత్కాలికంగా ఆందోళన విరమించారు. సుమారు ఐదు గంటల పాటు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు వాహనాలను దారి మళ్లించారు.

రూ.39.50 లక్షలు దారి దోపిడీ

కారులో వచ్చి దోచుకుపోయిన దుండగులు

మేదరమెట్ల: దొంగలు దారికాచి భారీ ఎత్తున నగదు దోచుకెళ్లారు. ఈ ఘటనపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఫీ తెలిపారు. ఎస్సై వివరాల మేరకు.. గుంటూరుకు చెందిన తల్లం స్వరూప్ ఆయన బావమరిది భానుప్రకాష్‌తో కలసి గుంటూరులో బంగారం షాపు నిర్వహిస్తుంటారు. స్వరూప్ శుక్రవారం రాత్రి 11.30 గంటల సమయంలో గుంటూరు నుంచి చెన్నైకు బంగారం కొనుగోలు చేసేందుకు తెలిసిన వ్యక్తి లారీలో రూ.39.50 లక్షలు డబ్బులు తీసుకొని బయలుదేరారు. లారీ కొరిశపాడు మండలం పీ.గుడిపాడు జాతీయ రహదారి వద్దకు రాగానే నంబరు ప్లేటు లేని కారులో వచ్చిన నలుగురు లారీకి అడ్డంగా కారును పెట్టారు. వెంటనే కారు నుంచి దిగి స్వరూప్‌ను బెదిరించి కర్రల సంచిలో ఉన్న డబ్బులు తీసుకొని స్వరూప్‌ను కారులో ఎక్కించుకున్నారు. కారులో తిమ్మనపాలెం గ్రోత్‌సెంటర్ వద్దకు తీసుకువెళ్లారు. ఎవరికైనా చెప్తే చంపివేస్తామని బెదిరించిన అగంతకులు తిరిగి వచ్చి పీ.గుడిపాడు జాతీయ రహదారి ప్రాంతంలో స్వరూప్‌ను దించి కారులో డబ్బులతో పారిపోయారు. ఈ సమాచారాన్ని శనివారం మేదరమెట్ల పోలీసులకు తెలియచేయడంతో ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లకు నగదు వసూలుపై వివాదం

- గుడి అభివృద్ధి పేరుతో నగదు వసూలు
- ట్రాక్టర్లు రోడ్డుపై పెట్టి ఆందోళన



కొల్లూరు లాక్ సెంటర్‌లో ఆందోళన చేపడుతున్న వ్యక్తులు, చర్చిస్తున్న ఎస్ఐ ఏడుకొండలు

కొల్లూరు: ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల నుంచి నగదు వసూలు వివాదంగా మారింది. నగదు వసూలును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. మండలంలోని పెసర్లంక అరవింద వారధి వద్ద ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపు ప్రక్రియ కొనసాగుతుంది. స్థానికంగా ఉన్న ట్రాక్టర్లతోపాటు, బయట ప్రాంతాలకు చెందిన ట్రాక్టర్లు ఇసుక రవాణా కోసం పెసర్లంక కృష్ణా నదికి రావడంపై స్థానికంగా అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. శనివారం ఉదయం పొన్నూరు ప్రాంతానికి చెందిన ట్రాక్టర్ల యజమానులు ఇసుక రవాణా కోసం రావడంతో బయట ప్రాంతాల వ్యక్తులు నదిలో ఇసుక కోసం రావద్దని పెసర్లంకకు చెందిన పలువురు ఇసుక తవ్వకాలను నిలుపుదల చేశారు. కొద్ది గంటలు ట్రాక్టర్లలో ఇసుక లోడింగ్‌ను నిలుపుదల చేసిన అనంతరం పెసర్లంకకు చెందిన పలువురు వ్యక్తులు బయట ప్రాంతాల నుంచి వచ్చే ట్రాక్టర్లు రూ.500 చొప్పున చెల్లించి ఇసుక తీసుకువెళ్లాలని నిర్ణయించారు. రూ.500 చొప్పున స్థానికంగా ఉన్న శివాలయం హుండీలో బయట ప్రాంతాలకు చెందిన ట్రాక్టర్ల యజమానులు వేయాలని, ఆ నగదుతో ఆలయ ప్రహరీ నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. ఈ క్రమంలో కొల్లూరుకు చెందిన ఓ వ్యక్తి ట్రాక్టర్ ఇసుక లోడింగ్‌కు రావడంతో రూ.500 చెల్లించాలని తెలపడంతో ఉచిత ఇసుకకు నగదు వసూలు చేయడం ఏమిటని, తాను నగదు ఇచ్చేది లేదని ఇసుక తరలించుకొని వెళ్లాడు. తిరిగి సాయంత్రం సమయంలో మరోసారి ట్రాక్టర్లో ఇసుక నింపుకొని వెళుతున్న సమయంలో రూ.500 కట్టని పక్షంలో ఇసుక ఆలయం వద్ద పోసి వెళ్లాలని పెసర్లంకకు చెందిన వ్యక్తులు పట్టుబట్టారు. ఇసుకను అక్కడే పోసి వెళ్లాడు. కొల్లూరు లాక్ సెంటర్‌లో రోడ్డుపై ట్రాక్టర్లు అడ్డు పెట్టి తమ గ్రామంలోంచి పెసర్లంక వ్యక్తులకు చెందిన ట్రాక్టర్లు ఎలా వెళతాయని ఆందోళనకు దిగారు. సుమారు గంటపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొల్లూరు ఎస్ఐ జి.ఏడుకొండలు సంఘటనా ప్రాంతానికి చేరుకొని ఇసుక ట్రాక్టర్ల వద్ద నగదు వసూలు చేయడం చట్టరీత్యా నేరమని పెసర్లంక వాసులను హెచ్చరించడంతోపాటు, ఇకపై ఎలాంటి అభ్యంతరాలు పెట్టరాదని సూచించి ఆందోళన విరమింపజేశారు. నగదు వసూళ్లకు బాధ్యుడిగా అనుమానిస్తూ పెసర్లంకకు చెందిన సాతా శివప్రసాద్‌ను అదుపులోకి తీసుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు.

నది వద్ద వాహనాలు దిగకుండా గండి

పెసర్లంక అరవింద వారధి వద్ద ఇసుక తవ్వకాలు చేపట్టకుండా నదిలోకి వాహనాలు ప్రవేశించకుండా స్థానికులు గండి కొట్టారు. పెదలంక వైపు నుంచి నదిలోకి ప్రవేశించి అరవింద వారధి సమీపంలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తవ్వకాలు చేపట్టడంతో వివాదం చోటుచేసుకుంది. గ్రామంలోని వాహనాలు నదిలోకి వెళ్లి ఇసుక తరలించకుండా ఉండేందుకు పొక్లెయిన్‌తో మార్గంలో గండి పెట్టించారు.

సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా చూడాలి

ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్



మాట్లాడుతున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల: కేంద్రం నిధులతో అమలయ్యే సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అందించాలని పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ అధికారులకు సూచించారు. జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) శనివారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించారు. కమిటీ చైర్మన్‌గా పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణప్రసాద్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయన్నారు. నిధులు పెండింగ్‌లో ఉంటే స్పష్టమైన నివేదిక ఇవ్వాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. అర్హులైన ఎస్టీలందరికీ జాబ్ కార్డులు జారీ చేసి, ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని తెలిపారు. యువతలో నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ఇళ్ల నిర్మాణంపై సమగ్ర వివరాలు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. జల జీవన్ మిషన్ కింద రూ.578 కోట్ల నిధులు మంజూరు కాగా 40 శాతానికి మించి పనులు చేయకపోవడంపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఎంపీ నిలదీశారు. పనులు చేసినప్పటికీ నిధులు విడుదల కాలేదని అధికారులు ఎంపీ దృష్టికి తెచ్చారు. తక్షణమే నివేదిక ఇవ్వాలని చెప్పారు. బాపట్లలో ఈఎస్ఐ హాస్పిటల్ ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. 17వ లోక్‌సభ నిధుల మంజూరు, వినియోగంపై అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు. గతంలో ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై విజిలెన్స్ విచారణ చేయిస్తామన్నారు. కలెక్టర్ జె.వెంకటమురళి మాట్లాడుతూ గ్రామాలలో సుస్థిర ఆస్తులు సమకూర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధులను ఖర్చు చేస్తుందని తెలిపారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో సమగ్ర విచారణ చేసి అర్హులకు మాత్రమే పింఛన్ అందించాలని కోరారు. జిల్లా అధికారి సీహెచ్ సత్తిబాబు, ప్రకాశం జెడ్పీ సీఈవో చిరంజీవి, గుంటూరు జెడ్పీ సీఈవో జ్యోతిబసు, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ ల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్ ప్రారంభం

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో రూ.ఐదు లక్షల నిధులతో ఏర్పాటుచేసిన ఎంపీ ల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఎంపీ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, సీపీఓ శ్రీనివాసులు, ఆర్డీఓ పి గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రేపటి నుంచి అంతర కళాశాలల క్రీడా పోటీలు

ఒంగోలు: ఈ నెల 21వ తేదీ నుంచి వేటపాలెంలో అంతర కళాశాలల ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వరప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని 224 కాలేజీల విద్యార్థులకు బ్యాడ్మింటన్ మెన్, షటిల్ మెన్, సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈ పోటీలు వేటపాలెంలోని బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో జరుగుతాయన్నారు. ఎంపికైన జట్లు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగే అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. టీం ఎంపిక బాధ్యతను ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ గంటా సాయి సురేష్ నిర్వహిస్తారని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ ఐ.దేవీ వరప్రసాద్ తెలిపారు.

కానిస్టేబుల్‌పై కేసు

లక్ష్మీపురం: పట్టాభిపురం స్టేషన్‌లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ దారి తప్పాడు. ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడమే కాకుండా ఆమె భర్తను హతమార్చుతానని బెదిరించాడు. ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌పై శనివారం కేసు నమోదు చేశారు. ఏటీ అగ్రహారం 4వ లైన్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి పెయింటింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఆయనకు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. వారి ఇంటి సమీపంలోనే పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించే యెలిశెల్ల కిరణ్ నివాసం ఉంటున్నాడు. సెప్టెంబర్ 23వ తేదీన తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నందుకు కిరణ్‌ను బాధితుడు నిలదీశారు. దీంతో విచక్షణరహితంగా కొట్టి, అంతు చూస్తానని కానిస్టేబుల్ బెదిరించాడు. బంధువులకు జరిగిన విషయం చెప్పి వారి సహాయంతో నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు.

ఇసుక అక్రమ రవాణాపై సమాచారం ఇస్తున్నాడని దాడి

– టీడీపీ, జనసేన నాయకుల అండతో రెచ్చిపోతున్న రౌడీషీటర్ హరి

మంగళగిరి: ఇసుక అక్రమ రవాణా వ్యవహారం రౌడీషీటర్ల మధ్య గొడవకు దారి తీసింది. మండలంలోని యర్రబాలెంకు చెందిన సురేష్ ఇసుక అక్రమ రవాణాపై అధికారులకు సమాచారం ఇస్తున్నాడనే కారణంతో శనివారం తాడేపల్లికి చెందిన రౌడీషీటర్ హరికృష్ణ తన అనుచరుడు రామకృష్ణతో కలిసి దాడి చేశాడు. కొంతకాలంగా తాడేపల్లి మండలం గుండిమెడ, ప్రాతూరు, చిర్రావూరు ఇసుక క్వారీల నుంచి హరికృష్ణ ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాడు. సురేష్‌పై దాడి ఘటనను వీడియో తీసిన యువకులు కొందరు జిల్లా ఎస్పీకి దానిని చేరవేశారు. ఎస్పీ ఆదేశాలతో హరికృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరి గతంలో రాజధాని ప్రాంతంలో ఇసుక, మట్టి, ఇనుము దొంగతనం చేయగా పోలీసులు అరెస్ట్ చేశారు. తాడేపల్లిలో దారి దోపిడీలు, ఇసుక, మట్టి, అక్రమ మద్యం వ్యాపారాలతో స్థానికులను ఇబ్బంది పెడుతున్నాడు. తనకు టీడీపీ, జనసేన నాయకుల అండ ఉందని హరికృష్ణ పేర్కొంటూ, తనను ఎవరూ ఏమీ చేయరని సవాల్ విసురుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. హరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వైభవంగా ముగిసిన దసరా ఉత్సవాలు


హారతి తీసుకుంటున్న భక్తులు


స్వర్ణ కవచాలంకృత శ్రీకనకదుర్గాదేవి

మోదుకూరు(తెనాలి): బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని చుండూరు మండల గ్రామం మోదుకూరులో ప్రసిద్ధి చెందిన శ్రీకనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలు శనివారంతో వైభవంగా ముగిశాయి. ఈ ఉత్సవాల సందర్భంగా జరిగిన తిరునాళ్ల ప్రత్యేకం. ఎక్కడా ఎప్పుడూ జరగని విధంగా ఉత్సవాలు చేసే ఆచారం ఇక్కడే చూడొచ్చు. మోదుకూరు, పరిసరాల నుంచే కాకుండా చాలా ప్రాంతాల నుంచి గ్రామస్తులు వచ్చి తప్పనిసరిగా అమ్మవారిని దర్శించుకుంటారు. దేశంలో ఎక్కడైనా దసరా ఉత్సవాలు దసరా పండుగ రోజుతో పూర్తవుతాయి. మోదుకూరులో ఇందుకు భిన్నం. దసరా పర్వదినాన అమ్మవారికి విశేషమైన పూజలు చేసి, రాత్రికి అమ్మవారికి కుంభం (అన్నం వండి) పోసి ఎర్రనీళ్ల పోసిన గుమ్మడికాయ (కూష్మాండ) బలిహారం చేశారు. అదేరోజు రాత్రి అమ్మవారి గుడి తలుపులు మూసివేశారు. తొమ్మిదో రోజైన శనివారం ఆలయ తలుపులు తీశారు. అమ్మవారికి శాంతిస్థాపన, అభిషేకాలు, విశేషమైన పూజలు చేశారు. విశేష అలంకారంతో స్వర్ణ కవచాలంకృత శ్రీకనక దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవం రోజున గ్రామంలో ఏమైనా అనివార్య కారణాలతో పండగ చేసుకోలేనివారు, తొమ్మిదో రోజున 'తిరుగు దీపాలు' అనే పేరుతో ఉత్సవం చేసుకుంటారు. అందుకే ఈ విధానాన్ని ఇక్కడ పాటిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు కనగాల లక్ష్మీకాంతారావు తెలిపారు. అన్నపరెడ్డి, ఆళ్ల, మల్లంపాటి వంశస్థులు ఆలయ కమిటీ పెద్దలుగా వ్యవహరిస్తున్నారు. వీరితోపాటు ఆలయ సహాయ అర్చకులు మామిళ్లపల్లి సుబ్రమణ్యం, కనగాల పవన్, కనగాల నిరంజన్, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

అండర్-14, 17 జిల్లా చదరంగ జట్ల ఎంపిక



క్రీడాకారులతో షేక్ ఖాసిం, వ్యాయామ ఉపాధ్యాయులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ – 14, 17 చదరంగం జిల్లా జట్లకు క్రీడాకారులు ఎంపికయ్యారు. చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన జట్ల ఎంపిక ప్రక్రియ అనంతరం రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వివరాలను శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ ఎండీ ఖాసిం మాట్లాడుతూ చెస్ ఎంపికకు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 340 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అండర్–17 జట్లు ఇవే..

బాలుర విభాగం: అర్జున్ ఆదిత్య, పీఎస్వీ యశ్వంత్ రాజ్ కుమార్ (గుంటూరు), ఎ. చంద్రమహేష్, ఐ. మెహిత్ వెంకటశ్రీసాయి, ఆర్. భార్గవ్ శ్రీనివాస నాయక్ (మాచర్ల).

బాలికల విభాగం: ఎ. సాయిదివ్య (గుంటూరు), ఎం. నాగసరియా (అమరావతి), పి. దివ్య (కొలకలూరు), షేక్ నజీరా (ఆత్మకూరు), ఎం. మైథిలి (అమరావతి).

అండర్–14 జట్లు ఇవే..

బాలుర విభాగం: కె. శాన్వి మౌజీ (మాచర్ల), ఏహెచ్ సూర్యనారాయణ, బి. ప్రజిత్, వై. యాజ్ఞస్ (గుంటూరు), ఆర్. లోకేష్ (పిడుగురాళ్ల).

బాలికల విభాగం: ఎం. తేజ అనూష, బి. భావన, మిరియాల సీహెచ్ లక్ష్మీ చేతన, ఎం. మనస్విని (గుంటూరు), సీహెచ్ మేరీ అక్షయ (తెనాలి).

ఓవరాల్ చాంపియన్‌షిప్ తమిళనాడు కైవసం




బాలికలు, బాలుర విభాగాల్లో ఓవరాల్ చాంపియన్‌షిప్ గెలుచుకున్న తమిళనాడు బృందాలు

ఏఎన్‌యూ: సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను తమిళనాడు అథ్లెట్ల బృందం సొంతం చేసుకుంది. పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఆ రాష్ట్ర అథ్లెట్లు అగ్రస్థానంలో నిలిచారు. ఓవరాల్ కేటగిరీలో కర్నాటక బృందం రెండు, కేరళ మూడో స్థానంలో నిలిచింది. బాలురు, బాలికల కేటగిరీలలో చాంపియన్‌షిప్‌లను తమిళనాడు అథ్లెట్ల బృందాలే సొంతం చేసుకున్నాయి. వ్యక్తిగత కేటగిరీలో అండర్ – 14 బాలుర విభాగంలో రాథోడ్ కార్తీక్ (తెలంగాణ), బాలుర అండర్–16 విభాగంలో ఆయుష్ ప్రన్షల్ (కర్నాటక), బాలుర అండర్ – 18 విభాగంలో దయానంద్ దుంపాన్నవార్ (కర్నాటక), పురుషుల అండర్–20 విభాగంలో షేక్ రోషన్ (ఆంధ్రప్రదేశ్)లు చాంపియన్‌షిప్ సొంతం చేసుకున్నారు. అండర్ 14–బాలికల విభాగంలో ఆర్తి ఎస్‌కే (తమిళనాడు), బాలికల అండర్–16 విభాగంలో డింపుల్ మహాశ్రీ లక్కోజు (ఆంధ్రప్రదేశ్), బాలికల అండర్–18 విభాగంలో స్తుతి శెట్టి (కర్నాటక), మహిళల అండర్ – 20 విభాగంలో శ్రీ వర్షని ఎస్‌కే (తమిళనాడు) వ్యక్తిగత చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. విజేతలకు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈసీ మెంబర్ ఏ హైమావతి, జాయింట్ సెక్రటరీ ఎ.వి. రాఘవేంద్రరావు, టెక్నికల్ అఫీషియల్ శ్రీనివాసరావు, ఏపీ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ. గౌతమ్ కిరణ్, అధ్యక్షుడు కె. మధుసూదనరావు, మాజీ ఇంటర్నేషనల్ అథ్లెట్ ఎస్ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు.

పోటీల్లో మూడోరోజైన శనివారం పలు అంశాల్లో జూనియర్ అథ్లెట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్షంలో కూడా విజయమే లక్ష్యంగా పోటీల్లో ప్రతిభ కనబరిచారు.


హర్డిల్స్ దూకుతున్న బాలురు

వరద బాధితులకు అప్సా రూ.64 లక్షల విరాళం


సీఎంకు నమూనా డీడీ అందజేస్తున్న నాయకులు

గుంటూరు ఎడ్యుకేషన్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఏపీ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) తరఫున సీఎం సహాయనిధికి రూ.64,02,854లను అందజేసినట్లు అప్సా కో చైర్మన్ మేకల రవీంద్రబాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సీఎం చంద్రబాబును శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి ఈ మొత్తం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, అప్సా కౌన్సిల్ చైర్మన్ కొమరగిరి చంద్రశేఖర్, ప్రతినిధులు మెట్ల జనార్దన్‌రావు, భాస్కరరావు, అప్పలనాయుడు, సింహాచలం పాల్గొన్నారని పేర్కొన్నారు.

అప్పులు చెల్లించమంటే ఆత్మహత్య బెదిరింపులు


కొప్పరపాడులో రోడ్డుపై బైటాయించిన మహిళ


అప్పులు ఇచ్చిన వారితో మాట్లాడుతున్న బల్లికురవ పోలీసులు

బల్లికురవ: అప్పులు ఇచ్చిన వారు డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీయడంతో ఓ మహిళ తాను ఆత్మహత్య చేసుకుంటానంటూ రహదారిపై కూర్చుని బెదిరింపులకు దిగిన ఘటన బాపట్ల జిల్లా బల్లికురవ మండలం కొప్పెరపాడులో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సిమెంటు, ఇనుము వ్యాపారం చేసేవారు. వ్యాపార నిమిత్తం పలువురి వద్ద అప్పులు చేశారు. నాలుగు సంవత్సరాల క్రితం ఆయన చనిపోయారు. తరువాత ఆయన భార్య అప్పులు తాను తీరుస్తానని చెబుతూ వస్తున్నారు. ఎన్నేళ్లయినా అప్పులు తీర్చకపోవడంతో విసిగిన బాధితులు శనివారం ఆమెను దుకాణం వద్ద నిలదీశారు. దీంతో ఆమె తన కుమార్తెతో కలిసి అద్దంకి–నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై బైటాయించారు. ఆత్మహత్య చేసుకుంటామంటూ బెదిరింపులకు దిగారు. దీంతో వారికి అప్పులు ఇచ్చిన వారు అవాక్కయ్యారు. మహిళ రోడ్డుకు అడ్డుగా బైటాయించడంతో వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వారిని పక్కకు పంపి, ట్రాఫిక్ పునరుద్ధరించారు.

విద్యార్థి దశ నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం. రవి

బాపట్ల టౌన్: విద్యార్థి దశ నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం. రవి తెలిపారు. మండలంలోని చెరువు జమ్ములపాలెం గ్రామంలో హాకీ అండర్–14, 17 బాలబాలికల పోటీలు శనివారం నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నలుమూలల నుంచి 200 మంది పాల్గొన్నారు. క్రీడలు ప్రారంభించిన అనంతరం ఎం. రవి మాట్లాడుతూ.. అండర్–17 విభాగంలో ఎంపికైన విద్యార్థులు నవంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు నెల్లూరులో, అండర్–14 కింద ఎంపికైన వారు 8 నుంచి 11 వరకు అనకాపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి షేక్ కరిముల్లా, డీఎస్‌డీవో బి. పాల్‌కుమార్, ఎంఈవో ప్రసాదరావు, పీఈటీలు చందు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొమ్మమూరు కాల్వలో బీటెక్ విద్యార్థి గల్లంతు

తెనాలి రూరల్: తెనాలి మండలం సంగంజాగర్లమూడి గ్రామంలోని కొమ్మమూరు కాల్వలో గుంటూరుకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి గల్లంతైన సంఘటన శనివారం జరిగింది. విద్యార్థి బంధువులు, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు లాం లోని చలపతి ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్న రవీంద్ర (20) తన ఐదుగురు స్నేహితులతో కలిసి శనివారం ఉదయం సంగంజాగర్లమూడి వచ్చాడు. సంగమేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం గుడి ఎదురుగా ఉన్న కాల్వలో ఈతకు దిగారు. ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉండటంతో రవీంద్ర గల్లంతయ్యాడు. మిగిలిన వారు అతడి కుటుంబ సభ్యులకు, తెనాలి రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మధ్యాహ్నం తెనాలి నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి గాలించే ప్రయత్నం చేశారు. రవీంద్ర గల్లంతైన ప్రదేశంతోపాటు జాగర్లమూడి లాకుల వద్ద కూడా గాలింపు చేపట్టినా ప్రయోజనం లేకుండా పోయింది. సాయంత్రం పొద్దుపోయే వరకూ గాలింపు జరిపినా ఆచూకీ దొరకలేదు. విషయం తెలుసుకున్న బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో సంగంజాగర్లమూడి చేరుకున్నారు. రవీంద్రకు తండ్రి లేడని, తల్లి గుంటూరు నగరపాలక సంస్థలో స్వీపర్‌గా పని చేస్తున్నారని తెలిసింది. రవీంద్ర సోదరుడు ఇంజినీరింగ్ చదువుతున్నట్లు బంధువులు తెలిపారు. దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సీహెచ్. ప్రతాప్ తెలిపారు.

పతకాలు సాధించిన విద్యార్థినికి అభినందన


షేక్ సాదియాను అభినందిస్తున్న వీసీ

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయం విద్యార్థిని షేక్ సాదియా కామన్‌వెల్త్ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటింది. ఏకంగా నాలుగు బంగారు పతకాలు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కేఎల్‌యూ వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్‌రామ్, డాక్టర్ కె. రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె. హరికిషోర్, వ్యాయామ అధ్యాపకులు, తండ్రి షేక్ సంధాని అభినందనలు తెలిపారు.

సౌత్‌జోన్ అథ్లెటిక్స్‌లో చీరాల క్రీడాకారుల ప్రతిభ


పతకాలు చూపుతున్న క్రీడాకారులు

చీరాల టౌన్: ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన 35వ సౌత్‌జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో చీరాలకు చెందిన క్రీడాకారులు పతకాలు సాధించారు. అండర్–16 బాలుర లాంగ్‌జంప్‌లో వెలుపుల యశ్వంత్‌రాజ్ రజతం, అండర్–20 బాలికల 400 మీటర్ల రన్‌లో పాలవలస మహాలక్ష్మీలు రజతం సాధించారు. వారిని, కోచ్ పులుగు ధనుంజయ శ్రీనివాసరెడ్డిని పలువురు అభినందించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILE

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్స్‌చే స్త్రీ/పు॥లకు కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1బ్రాడీపేట గుంటూరు 9297309612, 9347807270

EDUCATION

COACHING

■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ (EAPCET-2025 AP&TS). అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర: శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

SPOKEN ENGLISH

■ స్పోకెన్ ఇంగ్లీష్ కేవలం 35 రోజుల్లో తేలికైన పద్ధతుల ద్వారా గ్రామర్ తో సహా పూర్తిగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. విశ్వా అశోక్ కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట,గుంటూరు Cell: 7780618307, 9440181403

REAL ESTATE

■ గుంటూరు సిటీలో గోరంట్ల, లాం, JKC రోడ్, ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 9948779955

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ సంప్ర॥ జనచైతన్య మా ప్రత్యేకత. 7382396677

■ గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ప్లాట్లు, అమ్మదలచినా కొనదలచినా సంప్రదించగలరు. 62814 94079

■ ఇల్లు కొనుక్కోవడానికి వెతుకుతున్నారా? అయితే నం. JUNNUS ఏజెన్సీ, మేము మీరు కోరుకున్నా ఏరియాలో మీకు నచ్చిన ఇంటిని మీ బడ్జెట్లో 2 రోజుల్లో చూపిస్తాం. నం॥ 9701078858

FLAT FOR SALE

■ గుంటూరు, విద్యానగర్ 3/10వ లైన్‌లో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 2800 చ॥అ॥ల 3bhk ప్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు అక్యూపై. 7989456509, 9542757575

■ గుంటూరు, కొరిటిపాడు సాయిబాబా రోడ్ 4వ లైన్‌లో శ్రీభార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 1150 2bhk & 1660 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు అక్యూపై. 7989456509, 9542757575

■ రెడీ టు అక్యుపై 1 BHK-845 Sft ఫ్లాట్ అమ్మకానికి కలదు. 36 లక్షలు శ్రీశ్రీనివాస హోమ్స్ ఆర్టీసి కాలనీ, గుంటూరు. Ph: 9701162258, 7569916405

■ తాడేపల్లి పాతూరు రోడ్డులో YSR బొమ్మ సెంటర్ దగ్గర, తూర్పు, పడమర ఫేసింగ్‌తో, గృహ ప్రవేశమునకు సిద్ధముగా 3BHK లగ్జరీ ప్రీమియం ఫ్లాట్స్ (4272 sft.) 2 కార్ల పార్కింగ్, అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు USD:135 చ॥గ॥ 92464 95388

■ వర్షిక నివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేట్ దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 42 లక్షలే. ఫోన్ : 98481 10543, 88855 66086

HOUSE FOR SALE

■ విజయవాడలో & రాజధానిలో క్రొత్త బిల్డింగ్స్, అపార్ట్ మెంట్స్ , స్థలాలు & నున్నలో మామిడి, జామ, నిమ్మ, టేకు మొక్కలతో,లక్ష్మీపుర అద్దె వచ్చే 25సెంట్ల గెస్ట్ హౌస్‌లు అమ్మకం. 9848207177

LAND FOR SALE

■ అమరావతి, రాజధాని పరిధిలో కంతేరు నుండి తాడికొండ వెళ్ళు రహదారికి సమీపంలో డొంకరోడ్ ఫేసింగ్‌లో 1/2 ఎకరం భూమి అమ్మకమునకు కలదు. సంప్ర: 99592 43663

■ విజయవాడ to హైదరాబాద్ హైవే ఫేసింగ్ కమర్షియల్ ల్యాండ్ 4 ఎకరాలు కలదు. ఐకానిక్ బ్రిడ్జికి 300 మీటర్స్‌లో కోర్ క్యాపిటల్ అమరావతికి 7కి.మీ దగ్గరలో. సెల్: 93477 56501

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ అమరావతి రాజధాని దగ్గరలోని తాడికొండ, పొన్నెకల్లులో అతి తక్కువ ధరలలో Open Plots అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9885051911

TOLET

■ Single Bed Room, Independent House for rent. మరియు ఒక షాపు అద్దెకు కలదు. మంచిఏరియా. అతి తక్కువ అద్దె. నో డిపాజిట్ 9703853423

■ తెనాలి మారీసుపేట ఎరువుల కొట్టు బజార్ అలీ బ్యాటరీ షాపు ఎదురుగా నూతనంగా నిర్మించిన 1700 Sft, 1st ఫ్లోర్, ఫ్రొంట్‌ఫ్లోర్ కార్నర్ షాపులు–2 అద్దెకు ఇవ్వబడును. 9491581890

■ అరండల్‌పేట 11/1 లో 6-11-42 నందు 1st ఫ్లోరు ఆఫీసు పర్పస్‌కు రెంట్‌కు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. సంప్ర: 7396887273, 9492716403

TO-LET COMMERCIAL

■ తెనాలి చెంచుపేట మెయిన్ రోడ్‌లో G+5 కమర్షియల్ బిల్డింగ్ 30,000 Sft ఫ్లోర్ వైజ్‌గా / మొత్తంగా లీజుకు / అమ్మకం & 790 గ॥లోని డూప్లెక్స్ ఇల్లు అమ్మకం. ఫోన్ : 80880 28917

TOLET / LEASE

■ గుంటూరు బ్రాడీపేట 4/11లో తూర్పు ఫేసింగ్ ఫస్ట్ ఫ్లోర్ 1600 చ॥అ॥ గల RCC బిల్డింగ్ హాస్టల్స్/ ఆఫీసులకు/ కమర్షియల్‌కు అనువైనది అద్దెకి ఇవ్వబడును. Cont: 7032137583

SERVICES

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్:4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర. హరిహరమహల్ ఎదురుగా LVR క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

FOR SALE

■ ఉండవల్లి సెంటర్‌లో రన్నింగ్‌లో ఉన్న వెజ్ & నాన్ వెజ్ రెస్టారెంట్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 9848714795, 8143225088

LEAK PROFF

■ లీక్ ప్రూఫ్ వర్క్స్ 100%గ్యారంటీ. అపార్ట్‌మెంట్ రీమోడలింగ్ చేయబడును. స్లాబ్ లీకేజీ, వాటర్ ట్యాంక్ లీకేజీ, వాష్‌రూమ్ ఏరియా లీకేజీ & చెదల మందునివారణ, సంప్ర.గుంటూరు 7075558363

OLD AGE HOME

■ హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పని చేయుటకు మనుషులు కావలెను. జీతము 12000 – 15000 + ఉచిత వసతి + భోజనము. ఫోన్ 9347556162, 8309815249

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

SECOND SALE

■ స్కూల్ మరియు కాలేజీలకు అవసరమైన విద్యార్థులకు క్లాసు రూమ్‌లో చదువుకునే మంచి నాణ్యమైన పాతబెంచీలు అమ్మబడును. కావలసినవారు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ 9100069416

VASTHU

■ మీ ఇల్లు చూసి అంత కొంచెం వాస్తు మార్పులు చెప్పబడును. కొత్త ఇంటి ప్లానులు 100% గ్యారంటీ ఇవ్వబడును. మీఇల్లుపూర్తయ్యే వరకు అందుబాటులో ఉండగలము. గౌరు వాస్తు యం. మస్తాన్య 9640964570

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ 40సం॥లు గల ముస్లిం యువకుడు సొంత వ్యాపారం, ఆస్తిపరునకు 35–38 వయస్సు గల సంప్రదాయ యువతి కావలెను. సంప్ర॥ 9440986978

WANTED

■ గుంటూరు పట్టాభిపురంలోని ట్రాన్స్ మీడియా ఫైబర్ నెట్ నందు పనిచేయుటకు ఎంప్లాయిస్ (M) కావలెను. అ:10th, జీ:9000 7386600033

■ అమరావతిరోడ్, ఇన్నర్‌రింగ్‌రోడ్‌లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు వర్క్ చేయుటకు అందమైన ఆకర్షణీయమైన కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన లేడీ రిసెప్షనిస్ట్ కావలెను 9010243999

■ గుంటూరులోని మా సంస్థలో పనిచేయుటకు ట్యాలీ తెలిసిన కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ బాయ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, వర్కర్స్ కావలెను 9848436120

■ గుంటూరు సిటీ నందు జిరాక్స్ షాప్‌లో పనిచేయుటకు ఆడవారు కావలెను. తెలుగు టైప్ వచ్చిన వారికి ప్రాధాన్యత. వ:18-30 వర్క్ టైం: 9AM-6PM 8019244369

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జి నందు పనిచేయుటకు రిసెప్షన్ మేనేజర్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 7794946666

■ గుంటూరు సిటీ, మంగళగిరి లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీలో అకౌంట్స్ మరియు వివిధ విభాగాలలో పనిచేయుటకు B.Com/ M.Com/MBA/CA ఆర్టికల్స్/CA ఇంటర్ అర్హత కలిగి (MSఆఫీస్‌లో నాలెడ్జ్ కలిగి) కంప్యూటర్ అనుభవం ఉన్న అభ్యర్థులు కావలెను. అర్హత అనుభవమును బట్టి మంచి జీతం మరియు ఇతర అలవెన్సెస్ ఇవ్వబడును. ఆసక్తి గల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటాను 15రోజులలో psshr.recruit@gmail.comమరియు pssundar@polisetty.com (పై రెండు) మెయిల్స్‌కు పంపగలరు.

■ Wanted Full Time & Part Time Mother Teachers Helping Teachers & Care Takers Tiny Tots School, 4th Lane, Brundavan Gardens & Mahatma Gandhi Inner Ring Road, Guntur. 9491475531, 9676855679

■ తెనాలిలో MS Office, Excelలో అనుభవం ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీ: 10-15వేలు ఆటోనగర్, తెనాలి. లోకల్ వారికి ప్రాధాన్యం. 9490157852, 7815829957

■ గుంటూరులో పనిచేయుటకు ఆటోడ్రైవర్లు, డెలివరీ బాయ్స్, ఏరియా వారీగా కమిషన్ బేసిక్‌పై లైన్ సేల్స్‌మెన్, హెల్పర్స్ కావలెను. TVS XL వున్న వారికి ప్రాధాన్యత. 8142099909, 9032280008

■ గుంటూరు & తెనాలిలో YPD విద్యాసంస్థలైన B.Sc నర్సింగ్ కాలేజీలో పనిచేయుటకు M.Sc, B.Sc ఫ్యాకల్టీ PROలు, వాచ్‌మెన్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర: 9440884200, 9346925687

■ ఆయిల్ షాప్‌లో పనిచేయుటకు గుమస్తాలు మరియు ముఠావాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 7842345687, 8712346578

■ Wanted Receptionist (Computer) Nursing Staff (ANM or GNM) PRO & Degree qualifiaction. Cont : 7799200404, SIMS Hospital, Kothapet, Guntur

■ Montessori EM School GNT Requires Teachers, Incharges and PET. Cont: 63050 28254

■ గర్ల్స్ హాస్టల్ ఇన్‌చార్జీలుగా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 12000/- వరకు ఇవ్వబడును. Age: 20+. Qualification: SSC. ఉచిత భోజనం మరియు వసతి ఇవ్వబడును. పనిచేయు స్థలం: గుంటూరు. Master Minds. Contact: 91000 24059

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు వెయిటర్లు, క్లీనింగ్ స్టాఫ్ కావలెను. రూం+ భోజన సౌకర్యం కలదు. సంప్ర: 91603 20319

■ నరసరావుపేట దగ్గర యలమంద టోల్ ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ డ్యూ: 8 గం, జీతం: 11000/- & సెక్యూ॥ గార్డులు కావలెను. డ్యూటీ : 12 గం, జీతం: 10,500/- + ఇన్సెంటివ్స్, PF, ESI, రూమ్ + భోజనం. 73866 88787

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సాప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818882

■ ప్రముఖ నిధి బ్యాంకు నందు పని చేయుటకు సేల్స్ మేనేజర్స్ & ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం : Rs.18,000/- నుండి 28,000/- వరకు + ఇన్సెంటివ్స్. సెల్ : 83282 81861

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు టెలీ కాలర్స్ (శాలరీ) & డెలివరీ ఎగ్జిక్యూటివ్స్ (కమీషన్) కావలెను. Age: 21-40, గుంటూరు. లోకల్ వారు మాత్రమే. 8121502699, 7075569996

■ ప్రముఖ స్టార్ హోటల్ గీతా రీజెన్సీ నందు పని చేయుటకు వెజ్, నాన్‌వెజ్ కిచెన్ ఇన్‌చార్జ్, నాన్ వెజ్ బైరీస్ మాస్టర్స్, కిచెన్ అసిస్టెంట్స్, సౌత్ ఇండియన్ కర్రీ మాస్టర్స్, రెస్టారెంట్ వెయిటర్స్ & బాయ్స్, మెయింటెనెన్స్(ఎలక్ట్రీషియన్స్) మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి మంచి అనుభవం ఉన్న కార్ డ్రైవర్స్ వెంటనే కావలెను. అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. సంప్ర: 4/1 అరండల్‌పేట, గుంటూరు. 99490 77525

■ ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 20K. Ph: 8977639662, 8977639663

■ షిరిడీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు, వార్డ్ బాయ్స్, కాంపౌండర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Ph: 9391036931, 9246585901

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారు చేసిన లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.